రాత్రి భోజనాలయ్యాయి, కృష్ణమూర్తి కుర్చీలో కూర్చొని కథాంజలి మాస పత్రిక చదవడం ప్రారంభించాడు. వంటింటిలో పనులు పూర్తిచేసుకొని, మూర్తి ప్రక్కనేవున్న మరో కుర్చీలో కూర్చుంది రాధ. మూర్తి ఆమెవంక ఒకసారి చూచి, మళ్ళీ పత్రిక చదవడంలో లీనమయ్యాడు.

"అంత దీక్షగా చదువుతున్నారు ఏమిటో చెప్తారా" అని అడిగింది రాధ.

"కథల్ని చదువుతున్నాను; చాలా బాగున్నాయి; పెట్టెలో పుస్తకాలున్నాయి ఏదైనా ఒకటి తీసుకొని చదువుకో" అన్నాడు మూర్తి ముక్తసరిగా.

"నా బ్రతుక్కి హాయిగా చదువుతూ కూర్చునే యోగం ఎక్కడిదండీ? నా బ్రతుకే ఓ కథలాగుంటేను మరొకరి కథ చదివి ఏంచేయను?" అంది ఈసడింపుగా.

"ఏం? ఏమైంది నీ బ్రతుక్కి? ఎప్పుడూ ఏడుస్తుంటావ్" అన్నాడు విసుగ్గా మూర్తి.

"ఔను నేను మీకు బాగానే కనిపిస్తాను; ఏనగలూ నాణ్యాలు లేకున్నా బాగానే అగుపిస్తాను; నా ఖర్మ గొల్సు, నెక్లెస్‌తో సహా ఉన్న నగలన్నీ తలిదండ్రులు కష్టంలోవున్నారని వారికి అప్పగించారు. ఇప్పుడేమో చేయిస్తా చేయిస్తానంటూ ఏళ్ళు గడుపుతున్నారు; మొన్న మా చెల్లెలు పెళ్ళికి వెళ్ళానా? రెండు కళ్ళు చాలలేదండీ! చూడడానికి అబ్బా! అబ్బా! ఏం నగలు పెట్టుకున్నారు ఒక్కరొక్కరు? ఏంలేదన్నా తలా ముప్పయితులాల బంగారు నగలకు తక్కువ ధరించలేదండీ; అందులోకి నేనే వెలితి అందరు నన్ను అవహాస్యం చేస్తూ, అదోలా చూస్తూ తిరగసాగారు; నేను ముఖమెత్తి తిరగలేకపోయాను? ఇంకెప్పుడు చచ్చినా ఎవరి పెళ్ళికి వెళ్ళను" అంది రాధ.


"చచ్చినాక ఎలా వెళ్తావ్ గాని, వెళ్ళిచావు" అన్నాడు మూర్తి ఆమె నగలపిచ్చికి విసుక్కుంటు.

భర్త మాటలు విన్న రాధకు చాలా కోపంవచ్చింది, "మిమ్మల్ని పెళ్ళిచేసుకున్నాక చావకేంచేస్తాను చస్తాను నా ముద్దూ ముచ్చట ఎప్పుడు తీర్చారు గనుక, ఇప్పుడు తీర్చుతారు మీరు? మెడలో గొల్సు నెక్లెస్ చేయించుమని ఎప్పటినుంచో అంటున్నాను, చేయిస్తున్నారా? లేదు. ఛీ! ఛీ! ఏం సంసారం పాడు సంసారం" అంది రాధా ఏడుస్తూ.

"అనవసరంగా ఎందుకు బాధపడతావు రాధా, నగలులేనంతమాత్రాన మనల్ని మనమే చులకన చేసుకుంటూ, దుఃఖించడం సమంజసంకాదు. ఎవరో బుద్ధి


ఆంధ్ర ప్రదేశంలో మా ఏజెంట్లు :—

1. కొప్పురవారి శోభనాచలం అండ్ సన్స్, "ఆంధ్రా హొసియరి కింగ్" 67, వస్త్రలత - విజయవాడ - (ఎ.పి.)
2. శ్రీ పి. వెంటయ్య, నెం. 75, మదీనా బజార్, హైదరాబాదు (ఎ.పి.)
3. శ్రీ గ్రంధి చెంచయ్య అండ్ కంపెని, చీరాల, 523155 (ఎ.పి.)
4. శ్రీ రామకృష్ణ హొసియరి స్టోర్స్ టొబాకో బజార్, సికిందరాబాదు - (ఎ.పి.)




కేబిల్ : "రామ్‌మిల్స్" ఫోన్ : 20284

BUY THE BEST
Toplene
BRIEF & VEST

రామ్ కుమార్ నిట్టింగ్ మిల్సు

తిరుప్పూరు - 638602

TRADE MARK
పంజు
TEX
సాటిలేని
పంజుటెక్స్
P టెక్స్ హీరో
హాంకకాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్టైల్స్
తిరుప్పూరు-638602.

ఆంధ్రా మరియు ఒరిస్సా జిల్లాలకు ఏజెంట్లు:
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం.

లేనివాళ్ళు నీకు నగలు లేవని చులకన చేస్తే, నీవు చులకనై పోతావా? మన పరిస్థితుల్ని మనం అర్థం చేసుకొని, వాటి కనుగుణంగా మసలుకుంటూ, ఉన్నంతలో తృప్తి పడడమే గొప్పతనం. ఉన్నవాళ్ళని చూసి సంతోషించాలిగాని, వారికిలే మనకూ సిరులు కావాలని, నగలు ఉండాలని శక్తికి మించిన కోరికలు కోరుకుంటూ దుఃఖించడం అవివేకమే అవుతుంది. మనకన్నా లేని వాళ్ళు చాలామంది ఉన్నారన్న విషయం మరిచిపోవద్దు అమ్మానాన్నల అవసరాలకై ఉన్న నగలన్నీ వారికి ఇచ్చిన విషయం నీకు విదితమే. తలిదండ్రులు కష్టంలో ఉన్నప్పుడు కొడుకులు, కోడళ్ళు ఆదుకోకుంటే, మరింకెవరాదుకుంటారు? మనకు పరిస్థితులు అనుకూలించినపుడు నీకు నగలు చేయించాలని అనుకుంటూనే ఉన్నాను. ఇంతదానికే అంత విచారిస్తే ఏం బాగుంటుంది?" అన్నాడు భార్య భుజాలపై చేతులు వేసి ఓదార్చుతూ.

"చాల్లెండి మీ ఉపన్యాసం, చేతకానివారికి, మాటలెక్కువంటారు, అది మీ ఎడల అక్షరాలా నిజమనిపిస్తుంది" అంది రాధ ఈసడింపుగా భర్త చేతుల్ని విడిలిస్తూ.

"పరిస్థితుల్ని అర్థం చేసుకోకుండా ప్రవర్తించే భార్య ఇంటిలో ఉండడం మొగవాడు చేసుకున్న పాపం ఛీ! ఛీ! నిన్ను పెళ్ళిచేసుకున్నదే తప్పయింది మావాళ్ళెవరూ వద్దన్నా నిన్ను చేసుకున్నాను అందుకు తగిన శాస్తి చేస్తున్నావ్" అన్నాడు మూర్తి కోపంగా.

"ఆహాహా నన్ను చేసుకొని బాగా ఉద్ధరించారు లెండి అమాటే నేనంటున్నాను, మావాళ్ళెవరూ వద్దన్నా మిమ్మల్ని చేసుకొని అన్ని మురిపాలు తీర్చుకుంటున్నాను" అంది వెటకారంగ.

"ఇప్పుడు నన్ను ఏం చెయ్యమంటావ్ రాధా?" అన్నాడు మూర్తి అపహాసంగ.

"మెడలోకి గొల్సు, ఓ నెక్లెస్ చేయించు మంటున్నాను" విసురుగా చెప్పింది రాధ.

"ఎప్పుడన్నా చెయించగలను గాని ఇప్పుడు మాత్రం చేయించలేను" (సశేషం)

★

కూపను

కాలవినోదం

"కథాంజలి" కార్యాలయం
6-బి, మురుగేశ ముదలి వీధి, మదరాసు - 600001.

పూర్తి పేరు :

తండ్రి పేరు :

విలాసము :